క్లుప్తంగా

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం



పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామం కమలానగర్‌లో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు వీధుల్లో శ్రమధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, జ్యోతి, అధ్యాపకురాలు అనసూయ, గ్రామ యువకులు మొగిలిపాక మహేశ్, రెవెల్లి శివకుమార్, నక్క అరవింద్, అరుణ్, మధు, యాట శివ, చరణ్, అక్షయ్, సన్ని, నవకార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గోదా రంగనాయక స్వామి కల్యాణం



గోదాదేవికి 108కలశాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీగోదాదేవి అమ్మవారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు(ఆదివారం) శ్రీగోదారంగనాయక స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి 108కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం, అలంకరణ, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లికి అభిషేకం, హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో గల పెద్దమ్మతల్లి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అభిషేకం, హోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయోధ్య అక్షింతలతో ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి గదకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మన్నె భీమయ్య, కోమటి మత్స్యగిరి, ఆరె శ్రీనివాస్, మన్నె వెంకటేష్, ప్రతినిధులు మొల్కల రమేష్, కనుకరాజు, పోతరబోయిన నర్సయ్య, కోమటి జనార్దన్, పల్లె సీతయ్య, నల్ల నాగయ్య, పంగు సుంకయ్య, బుంగపట్ల శ్రీహరి, కరుణాకర్, అగ్గిరాములు, కోమటి లింగయ్య, బాలయ్య, ఉపేందర్, అంజయ్య, సతీష్ పాల్గొన్నారు.

సీఎం పీఆర్వో అయోధ్యరెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ



అయోధ్యరెడ్డికి బొకే అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ మల్లేశం

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి పీఆర్‌ఓగా నియమితులైన బోరెడ్డి అయోధ్యరెడ్డిని మండల మాజీ జెడ్పీటీసీ గంగపురం మల్లేశం శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

గేదెల అపహరణ

గుండాల : గుర్తుతెలియని వ్యక్తులు రెండు గేదెలతో పాటు దూడను అపహరించిన సంఘటన మండలంలోని తుర్కలశాపురం, గుండాలలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కలశాపురం గ్రామానికి చెందిన జ్యోతిరాజు గేదె, దూడ, గుండాల గ్రామానికి చెందిన మాదరబోయిన అంజయ్య గేదెను తమ వ్యవసాయ బావుల వద్ద రోజువారీగానే ఉంచారు. శుక్రవారం ఉదయం రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా గేదెలు లేక పోవడంతో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని గుర్తించి జనగామ జిల్లా నవాబుపేట గ్రామ అంగడిలో వెతికినట్లు తెలిపారు. శనివారం బాధిత రైతులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ యాకన్న తెలిపారు.

సులువైన పద్ధతుల్లో బోధన

- చార్టుల ద్వారా పాఠాలు
- చదువుపై ఆసక్తి కలిగేలా ఆటాపాటలు
- ఆదర్శంగా నిలుస్తున్న టి.రేపాక హెచ్‌ఎం విజయ



తయారు చేసిన చార్టులతో హెచ్‌ఎం విజయ



చార్టులను తయారు చేస్తున్న ఉపాధ్యాయురాలు



చార్టులను చూపించి బోధిస్తున్న టీచర్ విజయ

ఆత్మకూరు(ఎం) : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సులువుగా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలనే లక్ష్యంతో భిన్నంగా.. తనదైన శైలిలో పాఠాలు బోధిస్తున్నారు ఓ ఉపాధ్యాయురాలు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి కృషి చేస్తూ గ్రామస్తుల మన్ననలను చూరగొంటున్నారు. మండలంలోని తుర్కల రేపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎం.విజయ విద్యార్థులకు సులువైన పద్ధతిలో విద్యను బోధిస్తున్నారు. 25మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు ఆమె హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు.

స్వయంగా చార్టులను రూపొందించి బోధన..

విజయ ఒక వైపు హెచ్‌ఎంగా.. మరో వైపు ఉపాధ్యాయురాలిగా స్వయంగా చార్టులను రూపొందించి బోధన చేస్తున్నారు. ఇందుకోసం వత్తుల హరివిల్లు, గుణితాక్షర పదాలచార్ట్, ఆరోహణ, అవరోహణ చార్టులను తయారు చేసుకుంది. చార్ట్‌లను ఉపయోగించి ఆడుతూ.. పాడుతూ ఆటల మధ్య బోధన చేస్తుండడంతో విద్యార్థులు ఆసక్తిగా వింటుంటారు. గత సంవత్సరం ఈ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు గురుకులాలకు ఎంపికయ్యారు. దీంతో గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల వైపు దృష్టిపోకుండా తమ పాఠశాల వైపు మళ్లించుకుంటున్నారు. హెచ్‌ఎం విజయ కృషికి గ్రామంలోని పాఠశాల విద్యార్థులతో కళకళ లాడుతుంటుంది. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న విజయను గ్రామస్తులు అభినందించారు.

టీచర్‌తో చనువుగా ఉంటాం



టీచర్‌తో చాలా చనువుగా ఉంటాం. టీచర్ కూడా మాతో కలిసిమెలిసి ఉంటుంది. మాకు చదువు అర్థమయ్యే రీతిలో చెబుతుంది. అందుకు చాలా చార్టులను మా టీచర్ తయారు చేసి చూపించారు. – వైష్ణవి, రెండోతరగతి

చార్టులతో బోధిస్తున్నాను



విద్యార్థుల ఆసక్తి కోసం భిన్నతరహాలో చార్టులను తయారు చేసి విద్యాబోధన చేస్తున్నాను. ఆట, పాటల ద్వారా కూడా వారికి ఆసక్తి కలిగే తరహాలో బోధన చేస్తుంటాను. ఏ విధంగా చెబితే చదువు అర్థం అయితే అటువంటి చార్టులను తానే స్వయంగా తయారు చేస్తాను. – ఎం.విజయ, హెచ్‌ఎం టి.రేపాక

భువనగిరిలో సంక్రాంతి సందడి



బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



పట్టణంలో రంగులను కొనుగోలు చేస్తున్న యువతులు, మహిళలు

భువనగిరి : భువనగిరి పట్టణంలో ఒక రోజు ముందుగానే సంక్రాంతి పండుగ సందడి నెలకొంది. పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారి ఇరుపక్కలా ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాల వద్ద యువతులు, మహిళలు రంగుల కొనుగోళ్లతో రద్దీ నెలకోంది. దీంతో పాటు పండుగకు స్వంత ఊళ్లకు వెళ్లేందుకు నగరం నుంచి వస్తుండడంతో భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికులతో రద్దీగా కనిపించింది. సకాలంలో బస్సులు రాకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. బస్సుల్లో కిక్కిరిసి పోవడంతో పాటు పుట్‌బోర్డు ప్రయాణంతో వెళాల్సిన పరిస్థితి కనిపించింది.

కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజాపేట : కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు గవ్వల నర్సింహులు, జూకంటి ప్రవీణ్‌కుమార్, దోకె బాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని చల్లూరులో కురుమ సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కాదూరి అచ్చయ్య, కవిడె మహేందర్, గుంటి కృష్ణ, చెట్కూరి కుమార్, కరుణాకర్, బాలయ్య, బాలమల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట రూరల్ : కాచారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న విప్ బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం : క్రీడల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : ప్రతిఒక్కరూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని కాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. అనంతరం టెన్నిస్ రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న గ్రామానికి చెందిన ఇంజ నిషాను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బొమ్మలరామారం : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలు స్నేహభావాన్ని పెంచేందుకు దోహదం చేస్తాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను బీర్ల ఫౌండేషన్ సైతం ప్రోత్సహిస్తుందన్నారు. మచ్చ బాలకృష్ణాగౌడ్ జ్ఞాపకార్థం టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన మచ్చ శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ అనిత ఈశ్వర్‌గౌడ్, నాయకులు మోకు మధుసూదన్‌రెడ్డి, చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, ఎనగండ్ల సుధాకర్, దేశెట్టి చంద్రశేఖర్, రామిడి శ్రావణ్‌ప్రసాద్‌రెడ్డి, మన్నె శ్రీధర్, శ్రీహరినాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించడంతో ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రతినెలా రూ.10వేల జీవన భృతి ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్వయంకృషి ఆటో యూనియన్ భువనగిరి కొత్త బస్టాండ్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సభ్యుల సమావేశం అధ్యక్షుడు ఎడ్ల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఇమ్రాన్ పాల్గొని మాట్లాడారు. భువనగిరి కొత్త బస్టాండ్‌లో ఆటోలకు స్టాండ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వయంకృషి ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎడ్ల నరేష్, ఉపాధ్యక్షులు సిద్ధంకి శ్రీనివాస్, మగ్రి శివ, ప్రధాన కార్యదర్శిగా తారాల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా బోడ స్వామి, మాటూరి సతీష్, కోశాధికారిగా బండారి సుమన్, కార్యవర్గ సభ్యులుగా ఏర్పులే ఎల్లయ్య, మాటూరి శీను, మిర్యాల స్వామి, మిర్యాల సత్యనారాయణ, బీర రవి, ఆకుల రాజు, ఇట్టబోయిన గణేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



రామన్నపేట : లక్ష్మాపురంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రముఖ వ్యాపారవేత్త చల్ల తేజ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, మాజీసర్పంచ్ బత్తుల కృష్ణగౌడ్, బత్తిని వెంకటేష్, నీల ఐలయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని జనగాం గ్రామంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కళమ్మ, నాగరాజు, ఎదుటి తిరుమలేష్, బైకని కృష్ణ, వెంకటేశ్వర్లు, శశికళ, శ్రీధర్ తదితరులున్నారు.



సంస్థాన్ నారాయణపురం : బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్

వలిగొండ : ప్రభుత్వం మలిదశ ఉద్యమ కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కళాకారుడు మల్లం వెంకటేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కళాకారులు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారధి పేరుతో కేవలం 550మందికి ఉద్యోగాలు కల్పించారని, అందులో 70శాతం మంది కళాకారులు ఉద్యమానికి సంబంధం లేని వారే ఉన్నారని, నిజమైన కళాకారులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వేముల హరికృష్ణ, పోలేపెల్లి నర్సింహ, గోద భిక్షపతి, పోలపాక సత్యం, బూడిద కిషన్, కూచుమల్ల కుమార్, భూపతి రాములు, పోలేపాక ప్రవీణ్, సోమ జాన్ రెడ్డి, మహేష్, తదితరులు ఉన్నారు.

పతంగుల పంపిణీ

భువనగిరిటౌన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ముగ్గుల పోటీలు, పతంగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుంభం కీర్తిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, నరేష్, రాజు పాల్గొన్నారు.



పతంగులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



మోత్కూరు : దాచారంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



తుర్కపల్లిలో సీతారాముల ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి, మండలంలోని దాచారం గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలకు శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. దాచారంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజారి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అండెం రజితారాజిరెడ్డి, గ్రామపెద్దలు అండెం రాంరెడ్డి, అండెం సుధాకర్‌రెడ్డి, చిన్న పిచ్చిరెడ్డి, చింతల నర్సిరెడ్డి, అండెం రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సూరారం నర్సయ్య, నర్సింగ్, మహేష్, కడెం కిరణ్‌కుమార్, జామచెట్లబావి వద్ద బీసు బాషా, చంద్రమౌళి, రాంబాబు, సాయికుమార్, రంజిత్, రాఖేష్, రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని పలు కాలనీల్లో శనివారం భక్తులు అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతల కళశాలను శ్రీరామ నామస్మరణతో ఊరేగించారు. కార్యక్రమంలో సిందం లింగయ్య, జెల్ల వెంకటేశం, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, సాల్వేరు లింగం, ఈతాపుల రాజు, చంద్రగిరి వెంకటేష్, చిన్నపాక స్వామి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను భక్తులు శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. అలాగే పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బల్లా దుర్వాసులు, సోముల గణేశ్, ఎన్నం శివకుమార్, చిక్క కృష్ణ, రుద్ర పాండురంగ శాస్త్రి, దోర్నాల సత్యం, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, తుకారం, రాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో శనివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి, లింగోజిగూడెం, తాళ్లసింగారం గ్రామాల మాజీ సర్పంచ్‌లు రమనగోని శంకర్, సుర్వి నర్సింహాగౌడ్, స్థానికులు నల్ల అంజయ్యయాదవ్, దాసోజు భిక్షమాచారి, నల్ల శివప్రసాద్, బాతరాజు తరుణ్, గుత్తా శ్రీధర్‌రెడ్డి, కొసునం రాంరెడ్డి, వెంకటేశం, రాఖేష్‌రెడ్డి, లింగస్వామి, జగన్, కృష్ణ, గణేష్, లింగస్వామి, పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో రామజన్మభూమి అయోధ్య ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను శనివారం గ్రామస్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఉదయం శ్రీ సీతారామ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను అలకరించి పల్లకి సేవ నిర్వహిస్తూ ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళశికం జగదీష్, శ్రీనివాస్, రమాకాంత్‌శర్మ, లక్ష్మీనారాయణ, సైదులు, వెంకటస్వామి, క్రాంతి రాజుగౌడ్, బాలకృష్ణ, వెంకటేశ్, అనిల్‌కుమార్, సంతోష్, శివకాంత్, చంద్రకాంత్, అనిల్, భాస్కర్, వంశీ, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : అక్షింతల పంపిణీలో పాల్గొన్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : అక్షింతలతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : తాళ్లసింగారంలో అక్షింతలకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

బీజేపీ మత విద్వేశాలను రెచ్చగొడుతుంది



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనర్సు

మోత్కూరు : మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే బీజేపీ మత విద్వేశాలను రెచ్చగొడుతుందని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల మోదీ పాలనలో ప్రజల వ్యతిరేకతను కప్పిపుచ్చి ప్రజల దృష్టిని మరల్చేందుకే బీజేపీ మతాన్ని ముందుకు తెస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజలు శతాబ్దాలుగా శ్రీరాముడి ఆలయాలను నిర్మించుకొని ఉత్సవాలు నిర్వహించుకొని పూజిస్తుంటే గ్రామాల్లో మత విద్వేశాలతో అయోధ్య అక్షింతలని ప్రచారానికి పాల్పడుతున్నారని అన్నారు. సమావేశంలో పిట్టల చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, చింతకింది సోమరాజ్, వడ్డే లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన నిరుపేద దంపతులకు స్థానిక భవానీ సూపర్‌మార్కెట్ వారు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 14రకాల నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం మార్కెట్ నిర్వాహకులు జినుక నాగరాజు, పూసూక్రి నాగరాజు, తాటిపాముల నరేష్ అందజేశారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు

సంస్థాన్ నారాయణపురం : గ్రామాలోమద్యం (బెల్టు) షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ రాఘవేంద్ర అన్నారు. శనివారం మండలంలోని లచ్చమగూడెం, చిల్లాపురం, పుట్టపాక, సర్వేల్, శేరిగూడెం గ్రామాల్లో పోలీసులు బెల్టుషాపులపై దాడులు నిర్వహించారు.

చెక్కు అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన బేగం అనార్యోగంతో చికిత్స పొందుతుండడంతో ఆమె భర్త రహీంషరీఫ్‌కు రూ.2.50లక్షల విలువ గల ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం హైదారాబాద్‌లో అందజేశారు. ఆయన వెంట ముద్దంగుల నర్సింహ, ఉప్పల లింగస్వామి, అంతటి ధనరాజ్, నర్సిరెడ్డి, శ్రీనునాయక్ తదితరులున్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పుల్లాయిగూడెంలో భారత వికసిత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దిలీప్‌కుమార్, డిస్ట్రిబ్యూటర్ పి.దుశ్యంత్ రాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బీవీ రాజారావు, మాజీ జెడ్పీటీసీ పి.పూర్ణచందర్‌రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు పి.పూర్ణచందర్‌రాజు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువకులు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తాటిపాముల శేఖర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వెల్లంకిలో స్థానిక యువకులు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల నర్సింహ, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఆవనగంటి నాగేష్, తాటిపాముల కిరణ్‌కుమార్, రాము, సాయి పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ సెక్షన్ నుంచి తొలగింపు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో 35సంవత్సరాలుగా టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సెక్షన్ నుంచి రాయిస్‌ను తొలగించి కార్యాలయ విధుల్లో వేసినట్లు మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి శనివారం తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీలో ఒకే సెక్షన్‌లో ఎవరు ఎన్ని సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారో ఆయా విభాగాల అధికారులను కొరినట్లు, వారి నుంచి నివేధిక రాగానే మార్పులు చేర్పులు చేస్తామన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

రాజాపేట : మండల కేంద్రంలోని నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులకు శనివారం గౌటె లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టును గ్రామసర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాచపల్లి రాజు, నాయకులు రాంగాళ్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, బాలరాజు, సున్నంబట్టి రాజు, గౌటె అరుణ్, కాకల్ల భరత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలి

యాదగిరిగుట్ట : గోర్ బంజారాల ఆరాధ్య దైవమైన క్రాంతి కారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని గోర్ సేనా సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో భరత్, మోహన్, నరేష్, సురేష్, రమేష్, మధు, సందీప్, రణధీర్, రాజేష్, మహేష్, శంకర్, భరత్, నవీన్, తానియా కిస్టు తదితరులున్నారు.

ఇజ్రాయిల్ దేశ దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులకు నిరసనగా పట్టణంలో వామక్షాల పార్టీల ఆధ్వర్యంలో శనివారం ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, కల్లెపు అడివయ్య, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఎం.ఎగ్బాల్, సుంచు దేవయ్య, చంద్రశేఖర్, బెజాడి కుమార్, ఇక్కిరి సహదేవ్, రాజయ్య, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన భువనగిరి ధనుంజయ్‌గౌడ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి చిన్ననాటి స్నేహితులు కుటుంబానికి అండగా తమవంతు సాయంగా రూ.36వేల నగదును ధనుంజయ్‌గౌడ్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బాలేశ్వర్, దొమ్మాట వెంకటేష్, భూశాబోయిన శ్రీశైలం యాదవ్, గదసందుల వెంకటేశం, నల్లమాస శివరాజ్‌గౌడ్, జెట్టి మధుసూదన్‌రెడ్డి, సర్దార్ శ్రీశైలం, బి.మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన మంగళపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రాజు కుటుంబానికి అతడి స్నేహితులు శనివారం రూ.30వేల ఆర్థికసాయంతో పాటు 25కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మైల ఐలయ్య, యాట సత్యనారాయణ, చిక్క మంగ, దోర్నాల గణేశ్, ఏలే శ్రీనివాస్, రాజిరెడ్డి, ప్రభాకర్, ధనలక్ష్మి, పాశం వెంకట్‌రెడ్డి, మార్కండేయ, భావనారుషి పాల్గొన్నారు.